
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | మంగళవారం 23-09-2025
Medchal - Malkajgiri | Tuesday 23-09-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 118 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 118 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com

# సింగరేణి తెలంగాణకు ఒక మణిహారం



*దసరా పండుగ సందర్భంగా సింగరేణి కార్మికులకు వరుసగా రెండో ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. గడిచిన ఏడాది కాలంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాలు, సాధించిన విజయాల ఆధారంగా కార్మికులకు 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు.*

**జయభేరి, హైదరాబాద్ :**

సింగరేణి కార్మికులకు బోనస్ అందించాలన్న అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఇతర మంత్రులు, సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... సింగరేణి లాభాల్లో 34 శాతం మేరకు 819 కోట్ల రూపాయల మేరకు బోనస్‌ను ప్రకటించారు. తాజాగా ప్రకటించిన బోనస్ వల్ల ప్రతి కార్మికుడికి 1,95,610 రూపాయల చొప్పున ప్రయోజనం చేకూరనుంది. గతేడాది తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ. 5 వేల చొప్పున బోనస్ అందజేయగా, ఈసారి రూ. 5,500 చొప్పున బోనస్ చెల్లించాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

2024, 25 ఆర్థిక సంవత్సరానికి గాను పన్నులు పోగా సింగరేణి 6,394 కోట్ల మేరకు లాభాలను గడించగా, అందులో సింగరేణి సంస్థ విస్తరణకు 4,034 కోట్లు కేటాయించారు. మిగిలిన 2360 కోట్లను వివిధ రూపాల్లో కార్మికుల సంక్షేమ కార్యక్రమాలకు

...మిగతాది 2 లో

# భూనిర్వాసితులకు వెంటనే పరిహారం

- **తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవరించాలని, అదే సమయంలో రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.**

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, జాతీయ రహదారుల విభాగం, జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ, రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకు నెంబర్ల కేటాయింపు, సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా, తర్వాత ప్రక్రియలో

...మిగతాది 2 లో

# జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి ప్రయోజనం




- **జీఎస్టీ సంస్కరణలు ప్రతి కుటుంబానికి పొదుపు.. MSMEలకు, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.**

**జయభేరి, న్యూఢిల్లీ:**

జీఎస్టీ సంస్కరణలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. తగ్గించిన జీఎస్టీ రేట్లు ప్రతి కుటుంబానికి మరింత పొదుపును, వ్యాపారాలకు సులభతరం చేస్తాయని ఆయన అన్నారు. ఈ సంస్కరణలు సమాజంలోని ప్రతి వర్గానికి.. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, పేదలు,

...మిగతాది 2 లో

# ఏపీలో కొత్త డిజిటల్ శకం



- **పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్**
- **సాంకేతికతతోనే ప్రజలకు పాలన మరింత చేరువ**
- **వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఏపీలో 751 పౌర సేవలు**
- **విశాఖలో జరిగిన 28 వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో సీఎం చంద్రబాబు**

**జయభేరి, విశాఖపట్టణం, సెప్టెంబర్ 22:**

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకురావడమే లక్ష్యమని, డిజిటల్ పరివర్తన ద్వారానే ఇది సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలను ప్రజల మొబైల్ ఫోన్లకే చేర్చేలా రాష్ట్రంలో 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటికే 751 రకాల పౌర సేవలను అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. సోమవారం విశాఖపట్నంలో కేంద్ర ఐటీ, సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన 28వ జాతీయ ఈగవర్నెన్స్ సదస్సుకు ఆయన

...మిగతాది 2 లో



# 100 కోట్ల భూమి అక్రమ రిజిస్ట్రేషన్

**జయభేరి, రంగా రెడ్డి:**

అబ్దుల్లాపూర్ మెట్టు లో 100 కోట్ల విలువైన లక్ష గజాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ అయినట్లు సమాచారం.. స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,బ్యాంకు ఉద్యోగి సహా పలువురి పేర్ల పై అక్రమ రిజిస్ట్రేషన్ అయినట్లు సమయాచారం. నకిలీ ఆర్డీవో ప్రొసీడింగ్ ద్వారా అబ్దుల్లాపూర్ మెట్టు సబ్ రిజిస్టర్ ఆఫీసుల్లో రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించారు. బాటసింగారం రెవెన్యూ పరిధి 376 లో 223 ఎకరాల్లో శ్రీమిత్ర డెవలపర్స్ భారీ వెంచర్ నిర్మాణం జరిగింది. శ్రీమిత్ర డెవలపర్స్ ప్రజా ప్రయోజనార్థం వదిలివేసిన లక్ష గజాల భూమిని స్థానిక లీడర్లు మింగేసారు. నకిలీ ఆర్డీవో ప్రొసీడింగ్ తో శ్రీమిత్ర డెవలపర్స్ డైరెక్టర్ దశరథ రామయ్య ద్వారా రిజిస్ట్రేషన్ జరిగింది. నకి ఆర్డీవో ప్రొసీడింగ్ అని అబ్దుల్లాపూర్ మెట్టు రెవెన్యూ అధికారులు తేల్చారు. ఈ మేరకు అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. శ్రీమిత్ర డెవలపర్స్ డైరెక్టర్ దశరథ రామయ్య పైన కేసు నమోదు అయింది. అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,బ్యాంకు ఉద్యోగిలను గుర్తించారు.

# హైకోర్టు ఆదేశాలు మీకు పట్టవా



**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 22:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై బుల్డోజర్లతో దాడులు చేస్తోందని, ఇది పూర్తిగా హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సెలవు దినాల్లో ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినా,

...మిగతాది 2 లో



# కేఏపాల్ పై కేసు నమోదు

**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 22:**

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా. కె.ఎ. పాల్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. కేఏ పాల్ తనను లైంగికంగా వేధిస్తున్నాడంటూ ఓ మహిళా ఉద్యోగి షీ టీమ్‌ను ఆశ్రయించింది. బాధితురాలు కొంతకాలం నుంచి పాల్ కార్యాలయంలో పనిచేస్తున్నారని సమాచారం. కేఏ పాల్ తనపై లైంగిక వేధింపులపై పాల్పడుతున్నాడని వివరాలతో కూడిన ఆధారాలను బాధితురాలు షీటీమ్‌కు సమర్పించింది. ఆమె ఫిర్యాదుతో కేసును పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు షీ టీమ్ బదిలీ చేసింది. వెంటనే స్పందించిన పోలీసులు కేసును నమోదు చేసి తదుపరి

...మిగతాది 2 లో

# అరకెపూడి స్థలాలు అడ్డుకుంటారా..

- కవిత ధ్వజం



**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 22:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గాజుల రామారం, బాలయ్యబస్తీ, గాలీపోచమ్మ బస్తీలలో ఉన్న సర్వే నంబర్లు 307, 329/1, 342 పరిధిలో హైడ్రా కూల్చివేతలను మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి పెద్దవాళ్లు చేసిన కబ్జాలు, ఆక్రమణలు కనపడవా..

...మిగతాది 2 లో

# కోఠి ఈఎస్టీ లో భారీగా మురుగునీరు



- **ఒకవైపు మురుగు.. మరోవైపు దుర్గంధం**
- **దుర్వాసనలతో కంపుకొడుతున్న ఆసుపత్రి**
- **తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు, వైద్యసిబ్బంది**

**జయభేరి, హైదరాబాద్:**

రోగులకు వైద్యసేవలు అందించాల్సిన ఈఎస్టీ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మురుగు పరుగులు పెడుతుంది. దీంతో మురుగునీటి ద్వారా దుర్వాసనలు ఆసుపత్రి వార్డులకు వ్యాపిస్తుండటంతో రోగులు ముక్కు మూసుకుని చికిత్సలు పొంద ల్సిన దుస్థితి నెలకొంది. ఇక వార్డుల్లో చికిత్సలు పొందుతున్న రోగులకు వైద్యం అందించే వైద్యులు, సిబ్బంది పరిస్థితి సైతం మరింత దారుణంగా మారింది. ముక్కుకు మాస్కులు పెట్టుకుని,

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## సింగరేణి తెలంగాణకు..

వినియోగించడంతో పాటు, అందులో 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు. మొత్తంగా దాదాపు 71 వేల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. దసరా పండుగను పురస్కరించుకుని ఈ బోనస్ ప్రకటించగా దీపావళి పండుగ సందర్భంలో బోనస్‌కు సంబంధించి మరో ప్రకటన చేస్తామని తెలియజేశారు. సింగరేణి అభివృద్ధిలో సహకరించిన కార్మిక సంఘాలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికుల త్యాగం, శ్రమ, చరిత్ర ఎప్పటికీ మరువలేమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న దశలో బొగ్గు ఉత్పత్తిని స్తంభింపజేసి ఆనాటి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు ప్రత్యేకమైన పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణలో వారి భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని చెప్పారు. బొగ్గు గనుల ద్వారా సింగరేణి మొత్తం జాతికే వెలుగులు అందిస్తోందని, దేశంలో పరిశ్రమలు లాభసాటిలో నడుస్తున్నాయంటే కార్మికుల శ్రమ ఎంతో ఉందన్నారు. అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు లాభాల్లో వాటాలను పంచాలని నిర్ణయించామని అన్నారు. శ్రమ శక్తిని నమ్ముకున్న కార్మికులకు లాభాల్లో వాటాలను పంచడంతో పాటు సంస్థ భవిష్యత్తు ప్రణాళికలు, విస్తరణ కార్యక్రమాలు, కార్పొరేట్ రంగంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కార్మికుల సంక్షేమం, అభివృద్ధి సాధించే దిశగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థ కార్పొరేట్ రంగంతో పోటీ పడి తలెత్తుకునేలా భవిష్యత్తు పెట్టుబడులు, ప్రణాళికలతో ముందుకు వెళ్లే విషయంలో కార్మిక సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు. గత ప్రభుత్వ హయాంలో టెండర్లలో పాల్గొనకపోవడం వల్ల కోల్పోయిన రెండు గనులను తిరిగి సింగరేణి ఆధ్వర్యంలోకి తీసుకొచ్చే విషయంలో అన్ని మార్గాలను అన్వేషిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంతో సింగరేణి కూడా పోటీ పడుతుందని, ఆయాచిత లబ్ధి కోసం ప్రయత్నించడం లేదని ముఖ్యమంత్రి చెప్పారు. సింగరేణి మనుగడ, లాభాల ఆర్జన, ప్రపంచంతో పోటీ పడటం వంటి కీలక అంశాలపై కార్మికులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమాలోచనలు చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు పోతామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో రాష్ట్రం దాదాపు 7 వేల కోట్ల మేరకు ఆదాయం కోల్పోతోంది. ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. GST సవరణలతో ఏర్పడిన వ్యత్యాసాన్ని పూరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ విషయంలో ఉప ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తారని చెప్పారు.

## జీఎస్టీ సంస్కరణలతో.. ప్రయోజనం

మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (MSME) ప్రయోజనం చేకూరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సంస్కరణల తర్వాత జీఎస్టీ పన్ను రేట్లలో ప్రధానంగా 5% మరియు 18% అనే రెండు శ్లాబ్‌లు మాత్రమే ఉంటాయని మోదీ తెలిపారు. సెప్టెంబర్ 22, సోమవారం నుంచి అమల్లోకి వచ్చిన ఈ నూతన సంస్కరణల వల్ల, రోజువారీ అవసరాలైన ఆహారం, మందులు, సబ్బు, టూత్‌పేస్ట్ వంటి అనేక వస్తువులపై పన్నులు తగ్గుతాయని అన్నారు. ఈ పండుగ సీజన్‌లో 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' జరుపుకుందామని మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ సెప్టెంబర్ 22న పౌరులకు రాసిన బహిరంగ లేఖలో ఈ విషయాలను వెల్లడించారు. గతంలో 12% పన్ను ఉన్న వస్తువులు దాదాపుగా పూర్తిగా 5% శ్లాబ్‌లోకి మారాయని ఆయన వివరించారు. ఈ మార్పుల వల్ల పౌరుల పొదుపు పెరుగుతుందని, ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా వివిధ దుకాణదారులు, వ్యాపారులు సంస్కరణలకు ముందు, తర్వాత పన్నులను సూచించే 'అప్పుడు, ఇప్పుడు' బోర్డులు పెడుతుండటం హర్షణీయమని మోదీ పేర్కొన్నారు.
గత కొన్నేళ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడి, ఆకాంక్షలతో కూడిన నవమధ్యతరగతిగా ఎదిగారని ప్రధాని మోదీ తెలిపారు. వార్షిక ఆదాయం రూ. 12 లక్షల వరకు సున్నా పన్ను ఉండేలా భారీ ఆదాయ పన్ను తగ్గింపులతో మధ్యతరగతి ప్రజలను తాము మరింత బలోపేతం చేశామని ఆయన అన్నారు. స్వదేశీ నినాదాన్ని మరోసారి ప్రస్తావిస్తూ, దుకాణదారులు, వ్యాపారులు 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను మాత్రమే విక్రయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ అని గర్వంగా చెబుదాం" అని ఆయన పిలుపునిచ్చారు. సాధారణ ప్రజల్లో జీఎస్టీ రేట్ల తగ్గింపుపై వచ్చిన సానుకూల స్పందనను మోదీ తన 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతాలో పంచుకున్నారు. ప్రముఖ ఆంగ్ల, హిందీ దినపత్రికల మొదటి పేజీలో వచ్చిన వార్తా కథనాలను పోస్ట్ చేశారు. "మార్కెట్ల నుంచి ఇళ్ల వరకు, జీఎస్టీ బచత్ ఉత్సవ్ పండుగ సందడిని తీసుకొచ్చి, ప్రతి ఇంట్లో తక్కువ ధరలు, ప్రకాశవంతమైన చిరునవ్వులను అందిస్తుంది" అని మోదీ ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇది దేశవ్యాప్తంగా కొత్త జీఎస్టీ విధానానికి వచ్చిన అద్భుతమైన ఆదరణకు నిదర్శనమని అన్నారు.

## ఏపీలో కొత్త డిజిటల్ శకం

ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 'సివిల్ సర్వీసెస్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అనే ప్రధాన ఇతివృత్తంతో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐటీ, ఈగవర్నెన్స్‌పై దృష్టి సారించడం వల్ల పాలనలో గణనీయమైన మార్పులు వచ్చాయని, కమ్యూనికేషన్ రంగంలో వచ్చిన సంస్కరణలు ప్రజా జీవితంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తన హయాంలోనే ఈసేవ, మీసేవ వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లామని, ఇప్పుడు ఈఫైల్స్, ఈకేబినెట్ వంటి విధానాలతో నిర్ణయాలు వేగవంతం అయ్యాయని వివరించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్రంలో "క్వాంటం వ్యాలీ"ని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీని ద్వారా క్వాంటం కంప్యూటింగ్ సేవలను ప్రభుత్వ, విద్య, వైద్య రంగాలకు అందుబాటులోకి తీసుకురావచ్చని, ఇక్కడ ఒక బలమైన ఎకోసిస్టం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్వాంటం కంప్యూటర్ల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. మరోవైపు వైద్య రంగంలో టెక్నాలజీని అనుసంధానిస్తూ 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించామని, బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని తెలిపారు.
రానున్న పదేళ్లు దేశానికి అత్యంత కీలకమని, సాంకేతికత కారణంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదక రంగాల్లో వేగంగా మార్పులు వస్తున్నాయని చంద్రబాబు విశ్లేషించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'స్వదేశీ ఉత్పత్తుల' నినాదాన్ని స్వాగతిస్తున్నామని, దేశంలో తయారైన ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్‌టెక్ పార్కుల ద్వారా జాతీయ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన భాగస్వామి అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం, సదస్సులో భాగంగా 'డిజిటల్ ఏపీ' సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కోఠి ఈఎన్టీ లో భారీగా మురుగునీరు

దుర్వాసనలు పీలుస్తూనే వైద్యసేవలు అందించాల్సి వస్తుంది. ఇక అత్యవసరంగా ఈఎన్టీ ఆసుపత్రి క్యాజువాల్టీకి వచ్చే రోగుల పరిస్థితి మరీ దారుణం. మురుగునీటిలోంచి నడుచుకుంటూ వెళ్లాల్సిరావడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అవస్థలు పడుతూనే చికిత్సలు చేయించుకుంటున్నారు. అసలే వైద్య నిపుణుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక ఒకవైపు రోగులు అవస్థలు పడుతుంటే... అగ్నికి ఆజ్యం పోసినట్లుగా ఆరోగ్యాన్ని ప్రసాదించాల్సిన ఈఎన్టీ ఆసుపత్రి మురుగుతో దుర్గంధంగా మారి, తమ వారికి ఎక్కడ కొత్త రోగాలను అంటగడుతుందోనని రోగి సహాయకులు భయాందోళనలకు గురవుతున్నారు.

**పట్టించుకోని జీహెచ్ఎంసీ అధికారులు....**

ఈఎన్టి ఆసుపత్రి ప్రాంగణంలో నాలా డ్రైనేజీ పొంగిపొర్లుతూ ,ఏరులై ప్రవహిస్తున్నా జిహెచ్ఎంసి అధికారులు తమకేమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆసుపత్రి ప్రాంగణమంతా దుర్వాసనలు వెదజల్లుతూ రోగులు, వారి సహాయకులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ ఆచర్య తెలిపారు. ఆసుపత్రి దుర్గంధంగా మారినప్పటికీ పాలక వర్గం పట్టించుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తుందన్నరూ. ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఆసుపత్రిగా ఖ్యాతిగాంచిన కోఠిలోని ప్రభుత్వ చెవి, గొంతు, ముక్కు (ఈఎన్టీ) ఆసుపత్రిలో వైద్యం కోసం ముక్కు మూసుకుని చికిత్సలు చేయించుకోవాల్సిన దయనీయ పరిస్థితి నెలకొందని చెప్పారు.

# గేమ్ ఛేంజర్ గా జీఎస్టీ సంస్కరణ



**పెద్ద నోట్ల రద్దు, కరోనా పీడ దినాలు.. ఇలా అనేక సందర్భాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన అలా ప్రసంగించిన ప్రతి సందర్భంలోనూ సంచలన విషయాలను పంచుకున్నారు. ఆ విషయాలన్నీ జాతిని జాగృతం చేసే దిశగా నడిచాయి. విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. తాజాగా నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసారి కూడా సంచలన విషయాలను పంచుకున్నారు.అమెరికా హెచ్ వన్ బీ వీసాల మీద తీసుకున్న నిర్ణయం.. ఓట్ చోరీ.. నేపాల్ దేశంలో ఆందోళనలు.. ఇన్ని పరిణామల మధ్య నరేంద్ర మోడీ ఏదో ఒక కీలక విషయాన్ని వెల్లడిస్తారని.. సంచలన విషయాలను ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. దానికి తగ్గట్టుగానే నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. సంచలన విషయాలను వెల్లడించారు.. ఇటీవల కాలంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారతదేశంలో కూడా నేపాల్ మాదిరిగానే జెడ్ జనరేషన్ ఉద్యమం వస్తుందని వ్యాఖ్యానించారు .**

ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. ఏ క్షణమైనా సరే మన దేశంలో పెను ప్రకంపనలు చోటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ మాటలు ఏ రాజకీయ నాయకుడు అన్నా పెద్దగా పట్టింపు ఉండేది కాదు. రాహుల్ గాంధీ ఈమాటలు అనడంతో సాధారణంగానే చర్చ మొదలైంది. దీనిపై బీజేపీ కూడా ఘాటుగానే స్పందించినప్పటికీ.. మోడీ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దేశంలో నవరాత్రి ఉత్సవాలు మొదలవుతున్నాయి. దాంతోపాటు జీఎస్టీ బచత్ ఉత్సవం కూడా మొదలవుతుంది. ఐదు శాతం, 18% జీఎస్టి స్లాబులు మాత్రమే అమల్లోకి వస్తాయి. దీంతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లి విరుస్తుంది. ఈ సంస్కరణ భారతదేశ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంది. ఆత్మ నిర్భర్ దిశగా ఇది కీలకమైన ముందడుగు. గతంలో ప్రతి చోట రకరకాల పన్నులు విధించేవారు. ప్రజలను ఇబ్బందులు పెట్టేవారు. ప్రజలను గందరగోళం నుంచి బయటపడడానికి జీఎస్టీ అమల్లోకి వచ్చింది. వన్ నేషన్ వన్ టాక్స్ స్వప్నం సాకారం అయింది. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ఈ సంస్కరణలు తోడ్పడతాయి. ఫలితంగా పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని నెక్స్ట్ జెన్ జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతుందని" నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో రాహుల్ గాంధీ సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ జనరేషన్ జెడ్ తరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. వారిలో నేపాల్ తరహాలో ఉద్రేకాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.
ప్రధాని మాత్రం అలాంటివి చేయకుండా ఈ జనరేషన్ కు జీఎస్టీ మార్పుల వల్ల లాభం జరుగుతుందని పేర్కొన్నారు. యువత వల్లే దేశం ఈ స్థాయిలో ఉందని.. వారి కోసం ఏమైనా చేస్తామని ప్రకటించారు. తద్వారా రాహుల్ గాంధీ ఆశలపై నీళ్లు చల్లారు నరేంద్ర మోడీ.జీఎస్టీ స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇకపై స్టాండర్డ్ , మెరిట్ పేరుతో జీఎస్టీలో రెండే శ్లాబులు ఉంటాయి. వాటిలో ఒకటి 5% కాగా రెండోది 18%.గుట్కా, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లపై మినహా మిగిలిన ఉత్పత్తులపై పన్ను మార్పులు అమల్లోకి వచ్చాయి. తలనూనెలు, కార్న్‌ఫ్లేక్స్, టీవీలు, వ్యక్తిగత ఆరోగ్య ఉత్పతులు వంటివాటిపై పన్ను తగ్గనుంది. రోటీ, పరోటాలపై జీఎస్టీ సున్నా. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. ఖరీదైన కార్లు, పొగాకు ఉత్పత్తులుసిగరెట్లపై ప్రత్యేకంగా 40 శాతం స్లాబును ప్రతిపాదించారు. దాదాపుగా వ్యక్తిగత వస్తువులన్నింటికీ పన్ను తగ్గించడం ద్వారా దేశీయ వినిమయాన్ని పెంచి.. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది.
వ్యక్తిగత, ఆరోగ్య బీమా పథకాలపై జీఎస్టీ రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. అన్ని నిర్ణయాలనూ ఏకాభిప్రాయంతో తీసుకున్నామని, ఏ ఒక్క రాష్ట్రం వీటిని వ్యతిరేకించలేదని నిర్మలా సీతారామన్ తెలిపారు.సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. జీఎస్టీ రేట్లలో కొత్త మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఇన్సూరెన్స్ రంగానికి జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అన్ని రకాల హెల్త్, లైఫ్, టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గుతుంది బీమా రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ తగ్గింపు పూర్తిస్థాయిలో అమలు కాకపోవచ్చనే అంచనాలూ లేకపోలేదు. రాష్ట్రాల ఆదాయాన్ని 14 శాతం పెంచి, రక్షించాలని జీఎస్టీ విధానాన్ని రూపొందించగా.. గత అయిదేళ్లలో రాష్ట్రాలు రూ.63,265 కోట్లు అదనంగా పొందాయని తెలిపింది. జీఎస్టీ ఆదాయం పెంచుకోవడం ద్వారా ప్రతి రూ.100 జీఎస్టీలో రాష్ట్రాలకు దాదాపు రూ.70.5 వస్తున్నట్లు వివరించింది. జీఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడు రాష్ట్రాలకు అయిదేళ్ల వ్యవధిలో 14 శాతం వార్షిక ఆదాయ పెరుగుదలకు హామీ ఇచ్చారు. విలాస వస్తువులు, హానికర ఉత్పత్తులపై సెస్ వసూలు చేసి, ఆదాయ లోటును భర్తీ చేస్తామనీ పేర్కొన్నారు. కానీ, కరోనా మహమ్మారి కారణంగా ఆదాయ లోటు పెరిగింది. కేంద్రం రూ.2.69 లక్షల కోట్ల రుణాలు తీసుకుని, ఆ మొత్తాన్ని రాష్ట్రాలకు అందించింది.
మొత్తంగా రాష్ట్రాలు రూ.9.14 లక్షల కోట్ల పరిహారం పొందాయి. ఇది హామీ ఇచ్చిన మొత్తంతో పోలిస్తే రూ.63,265 కోట్లు అధికమని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది.202526 ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రాలు జీఎస్టీ పేరంగా నికర ఆదాయంతోనే ఉంటాయని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. 9.5 శాతం నికర జీఎస్టీ రేటుతో అదనంగా రూ.52,000 కోట్ల ఆదాయం వస్తుందని, దీంట్లో రాష్ట్రాలకు, కేంద్రానికి రూ.26,000 కోట్ల చొప్పున వస్తుందని వివరించింది. రాష్ట్రాల వారీగా అంచనాలు కూడా నివేదికలో పేర్కొంది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ అంచనా ఆదాయం రూ.35,863 కోట్లుగా ఉండగా, జీఎస్టీ సవరణ అనంతరం రూ.52,622 కోట్ల వరకూ ఆదాయం లభిస్తుందని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. అంటే, రూ.16,759 కోట్ల వరకూ ఆదాయం పెరగనుందని పేర్కొంది. తెలంగాణ విషయానికి వస్తే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం రూ.42,075 కోట్లు వచ్చే అవకాశం ఉండగా, సవరణ తర్వాత రూ.8,705 కోట్లు అదనంగా మొత్తం రూ.50,779 కోట్లు రావొచ్చని నివేదిక వెల్లడించింది. గతంలో జులై 2018, అక్టోబరు 2019లో రేట్లు తగ్గించినప్పుడు తాత్కాలికంగా 34% రాబడి తగ్గినా తర్వాత 56% వృద్ధితో రాష్ట్రాలకు మరింత ఆదాయం వచ్చిందని పేర్కొంది. మొత్తంగా రూ.లక్ష కోట్ల అదనపు ఆదాయం వచ్చిందని పేర్కొంది. జీఎస్టీ వ్యవస్థ గిరాకీని పెంచడమే కాకుండా, పన్ను వ్యవస్థను సరళీకరించిందని తెలిపింది.గత ఎనిమిదేళ్ల జీఎస్టీ ఆదాయాన్ని విశ్లేషించినా అంత కంగారు పడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో జీఎస్టీ ప్రవేశపెట్టినప్పుడు కూడా పలురకాల పన్నులు ఎత్తేసి.. ఒకటే పన్ను అంటే ఆదాయం తగ్గుతుందని భయపడ్డారని గుర్తుచేశాయి. కానీ వాస్తవం వేరేగా ఉందని గణాంకాలు రుజువు చేశాయని తెలిపాయి. జీఎస్టీ ఆదాయ స్థిరీకరణకు కాస్త సమయం పట్టిందని, ఒక్కసారి జీఎస్టీ ఆదాయ స్థిరీకరణ జరిగిన తర్వాత.. పన్ను వసూళ్లు క్రమంగా పెరిగాయని విశ్లేషించాయి. ఇప్పుడు కూడా నష్టాలు, వాటిని పూడ్చుకోవడంపై పక్కా అంచనాలు వేసుకున్నాకే.. కేంద్రం జీఎస్టీ హేతుబద్ధీకరణ నిర్ణయం తీసుకుందని చెబుతున్నాయి.




## భూనిర్వాసితులకు పరిహారం

జరుగుతున్న జాప్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం జరగొద్దని, అలాంటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. "ఆర్ఆర్ఆర్ దక్షిణ, ఉత్తర భాగాలు రెండు వేర్వేరు ప్రాజెక్టులుగా చూడొద్దు. సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలి. వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏక కాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు ఎన్‌హెచ్ఏఐ సహకరించాలి. భారత్ ఫ్యూచర్ సిటీ అమరావతి మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలి. భారత్ ఫ్యూచర్ సిటీలో తాము డ్రైపోర్ట్, లాజిస్టిక్ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్ విజయవాడల మధ్య 70 కి.మీ దూరం తగ్గడంతో పాటు సరుకు రవాణాతో దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంత రద్దీ, ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఏర్పడుతుంది. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నాం, బెంగళూర్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అమరావతి మధ్య రైలు మార్గం అవసరం. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉండటమే కాకుండా లాభసాటిగా ఉంటుంది. హైదరాబాద్ శ్రీశైలం మార్గంలో రావిర్యాల మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలి. శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం రిజర్వాయర్, టైగర్ ఫారెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారు" అని వివరించారు. హైదరాబాద్ మన్నెగూడ రహదారిలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్‌మంచిర్యాల నాగ్‌పూర్ నూతన రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలను ఎన్‌హెచ్ఏఐ అంగీకరించాలి. మంచిర్యాల వరంగల్ ఖమ్మం విజయవాడ జాతీయ రహదారి (NH163G), ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల (NH63), జగిత్యాల కరీంనగర్ (MH563), మహబూబ్‌నగర్ మరికల్ దియోసుగూర్ (NH167) రహదారులకు సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లను హెచ్చరించారు. భూ సేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారం నిర్ణయం, పంపిణీ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు వేస్తామని హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు.

## హైకోర్టు ఆదేశాలు మీకు పట్టవా..

ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. గాజులరామారంలో నిన్న పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "హైకోర్టుకు సెలవు ఉన్న రోజు చూసి మరీ పేదల ఇళ్లను కూల్చివేశారు. ఈ హైడ్రా బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతుంది తప్ప, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న పెద్దల జోలికి వెళ్లదు" అని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి సోదరుడితో పాటు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి వంటి వారు ప్రభుత్వ భూముల్లో, చెరువు శిఖంలలో నిర్మాణాలు చేసినా వాటిని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు.గాజులరామారంలో జరిగిన కూల్చివేతల్లో తమ పార్టీ కార్యకర్త సర్దార్ ఇంటిని కూడా పడగొట్టారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేసిన ఆ ఇంటిని తిరిగి నిర్మించి ఇచ్చే పూర్తి బాధ్యత తాను స్వీకరిస్తున్నానంటూ ఆయన భరోసా ఇచ్చారు. "గాజులరామారంలో ఇళ్లు కూల్చారు, రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకి కూడా రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే మన ఇళ్లను కూలగొట్టడానికి లైసెన్స్ ఇచ్చినట్లే" అని ఆయన వ్యాఖ్యానించారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, ఇక ఆ పార్టీ సినిమా అయిపోయిందని కేటీఆర్ విమర్శించారు.

## కేఏపాల్ పై కేసు నమోదు

దర్యాప్తు ప్రారంభించారు."కొద్దిరోజులుగా కేఏ పాల్ లైంగికంగా వేధిస్తున్నాడు. పని పేరుతో అనుచితంగా ప్రవర్తిస్తున్నాడు. వాట్సాప్‌లో అసభ్యకరమైన మెస్సేజ్ లు చేస్తున్నాడు." అని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొంది. పోలీసుల సమాచారం ప్రకారం, ఆమె అందించిన ఆధారాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మరెవరికైనా workplace లో ఇలాంటి అనుభవాలు ఎదురైతే, వెంటనే షీ టీమ్ లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పంజాగుట్ట పోలీసులు ఆమెకు హామీ ఇచ్చారు.ఈ కేసు రాజకీయంగా సంచలనం రేపే అవకాశముంది. కేఏ పాల్ టీం మాత్రం మహిళ ఆయనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొంది. ప్లాన్ ప్రకారం ఆయనపై ఆరోపణలు చేస్తున్నారంటూ కొట్టిపారేసింది.

## అరకెపూడి స్థలాలు..

పేదల ఇండ్ల మీదకు వచ్చి కూల్చడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి దమ్ముంటే కనుక బడాబాబులు చేసిన కబ్జాలు, అక్రమ నిర్మాణాలను ముందుగా కూల్చాలని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు హైడ్రా సిబ్బంది అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. కూల్చివేతలతో నివాసాలు, తమ షెడ్లు కోల్పోయి బాధపడుతున్న వారిని మాజీ ఎమ్మెల్సీ కవిత సోమవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ఆమె తీవ్ర విమర్శలు చేశారు.గాజులరామారం బస్తీలో పేదల ఇళ్లను కూల్చివేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కవిత విమర్శించారు. పేదల ఇళ్లను కూల్చడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. అమాయక ప్రజల ఇండ్లను కూల్చి, వారి రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
కోర్టు ఉత్తర్వులు అమలు చేయకుండా, శనివారం, ఆదివారం వంటి వారాల్లో హైడ్రా అధికారులు కూల్చివేతలు జరపడాన్ని కూడా కవిత విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకోకుండా తమ ఇష్టరీతిన పేదల ఇళ్ళను కూల్చుతోందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**అరికెపూడి గాంధీ భూమి స్వాధీనం చేసుకోండి**

ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలని కవిత సవాల్ విసిరారు. ముందస్తు సూచనలు, నోటీసులు లేకుండా కూల్చివేతలు చేపట్టడం సరికాదన్నారు. పేదలను, చిన్న పిల్లలను కూడా బయటకు పంపి వారి ఇళ్ళను కూల్చడం హేయమైన చర్యగా అభివర్ణించారు. నిరుపేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు కట్టించి ఇచ్చిన తరువాతే ఈ నిర్మాణాలను కూల్చాలని కవిత డిమాండ్ చేశారు. వారికి వసతి ఏర్పాట్లు చేయకుండా అక్రమ నిర్మాణాలు తొలగించడం సరికాదన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు కట్టించి ఇస్తామంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చాక మాత్రమే, వారి షెడ్లు, నిర్మాణాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- ప్రజా పాలనలో అక్రమానిస్టులు సిగ్గుచేటు
- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం
- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే కుట్ర
- సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరుపై కాంగ్రెస్ చర్యలు తీసుకోవాలి
- కేశం పేట ఎల్ హెచ్ పిఎస్ మండల అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్
- తెలంగాణ గిరిజన సంఘం నాయకులు ఈశ్వర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్ డిమాండ్ చేశారు



**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 22 :**

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు. కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలను అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తుంది. సోమవారం ఉదయం 6గంటల సమయంలో వారిని అక్రమంగా అరెస్ట్ చేసి షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా జరుపుల రాజు నాయక్ మాట్లాడుతూ; కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లంబాడాలపై చేస్తున్న విభజనను ఖండించారు. గత 50 సంవత్సరాలుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు, తెల్లం వెంకట్రావులు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగా ఆనాడున్న సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధి పొందిందని అన్నారు. కొంతమంది బిజెపి పార్లమెంటు సభ్యులతో సంతకాలు చేయించి ప్రధాని నరేంద్ర మోడీకి మెమొరాండం సమర్పించారని గుర్తుచేశారు. బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని అన్నారు. ఈశ్వర్ నాయక్, లక్ష్మణ్ నాయక్ ,శ్రీను నాయక్ లు మాట్లాడుతూ; అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగతంగా చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా అనేకసార్లు సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో కేసులు వేసి ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేశారని గుర్తుచేశారు.అయినా సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లాంటి కొంత మంది పరిష్కారం కానీ రాజ్యాంగ వ్యతిరేక డిమాండ్ ను పదే పదే ముందుకు తెస్తూ న్యాయస్థానాల్లో కావాలని కేసులు వేస్తూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కోట్లాదిమంది ఆదివాసి గిరిజనుల హక్కులను, షెడ్యూల్డ్ ప్రాంత రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 కు వ్యతిరేకంగా పోరాడాలని హితవుపలికారు. షెడ్యూల్ ప్రాంతంలో 100% స్థానిక గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ గత 25 ఏళ్లుగా అమలైన జీఓ నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేసి ఐదేళ్లు గడుస్తున్నా కొత్త జీవో కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు పోరాడటం లేదని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1/70 చట్టం, పీసా చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల భూములు, అటవీ సంపదను బడా కార్పొరేట్లకు, భూస్వాములకు కట్టబెడుతున్నా ఆ పార్టీలోని గిరిజన ప్రజాప్రతినిధులు ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. గిరిజన బంధు తరహాలో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తాం, ప్రతి గిరిజన గూడెం, తండాల పంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ఇస్తాం, పోడు భూములకు హక్కులు కల్పిస్తాం, మైదాన ప్రాంతంలో ఐటిడీఏలను నిర్మిస్తాం, రిజర్వేషన్లను 10 నుండి 12 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 15 రకాల హామీలపై గిరిజనులు పోరాడకుండా దృష్టిని మళ్లించడానికే కుట్రపూరితంగా ఆ పార్టీ వ్యవహరిస్తుందనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేశామనే పేరుతో సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ,విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ సృష్టించే వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గా దేవి విగ్రహ ప్రతిష్ట

**జయభేరి, పరవాడ:**

పరవాడ గ్రామంలో బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రులు మహోత్సవ సందర్భంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి , మాడుగుల, పాయకరావు పేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు, పరవాడ మాజీ సర్పంచ్ పైల అప్పారావు & నీలిమ దంపతులు చేతులు మీదుగా నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ దేవి నవరాత్రులు మహోత్సవ సందర్భంగా దుర్గమాత ఆశీశులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.దానిలో భాగంగా బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గ దేవి లక్కీ డ్రా బుక్ ల ను ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ ఎస్ అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు, పరవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు, వై.సి.పి యూత్ నాయకులు చీపురుపల్లి శ్రీనివాసరావు, పరవాడ వార్డ్ మెంబెర్లు పైల అప్పల నాయుడు సత్యవేణి, పైల వెంకట్రావు, వర్రీ లక్ష్మి, పైల హరీష్, గెడ్డం రామారావు, టీడీపీ నాయకుడు పైల రామచంద్రరావు,పైల రాధాకృష్ణ, బొద్దపు అయ్యబాబు, వర్రీ భాస్కరావు, పైల పైడం నాయుడు, పైల లక్ష్మణ రావు, చుక్క శివ , రెడ్డి భార్గవ్, పైల సురేష్, బీజేపీ నాయుకులు గండి నమో, గండి మహేష్, రెడ్డి చిన్న, బొంకులదిబ్బ యూత్ సభ్యులు , ఉత్సవ కమిటీ సభ్యులు, భవానీలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు

- భక్తిశ్రద్ధలతో అమ్మవారి ప్రత్యేక పూజలు

**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీతో పాటు మేడ్చల్ మండలంలోని గ్రామాల్లో దేవి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రుల సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండ్లపోచంపల్లి, పలు గ్రామాల్లో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారిని నెలకొల్పారు. నవరాత్రుల్లో అమ్మవారు తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలలో దర్శనమియ్యనున్నారు. మొదటి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ ఆవరణలో నిర్వహించిన దుర్గాదేవి పూజల్లో రాజకీయ నేతలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రి పూజల్లో మొదటి అవడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సరస్వతి, దొడ్ల మల్లికార్జున్, అమరం జైపాల్ రెడ్డి, భేరి బాలరాజు, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను బహుమతిగా ఇస్తున్న నాగారం ఏఈఓ

- నాగారం యూరియాను పక్క మండలానికి తరలిస్తున్న కాటం రాజు
- ఏఈఓ కాటం రాజు వ్యవహారతో తీవ్ర ఆగ్రహంతో రైతులు

**జయభేరి, పరకాల, సెప్టెంబర్ 22:**



పరకాల మండలం నాగారం క్లస్టర్ పరిధి లోని రైతులకు యూరియా అవసరానికి లేక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. కాని నాగారం ఏ ఈ ఓ కాటం రాజు మాత్రం రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యగా వ్యవహరించడమే కాకుండా అధికార దుర్వినియోగం చేస్తూ యూరియా ను తమ బందువులకు పండుగకు బహుమతి గా ఇస్తున్నాడు. స్థానిక రైతుల చామాచారం ప్రకారం కమలాపూర్ మండలానికి చెందిన తమ బందువులకు స్థానిక రైతులకు ఇవ్వాల్సిన కోటనుండి యూరియా సుమారు 08 బస్తాలా వరకు తమ బంధువుల కోసం ఒక వాహనలో శనిగరం పంపించడంతో రైతులు ఆ వాహనాన్ని వెంబడించి నడికుడాలో పట్టుకున్నారు. ఈ సంఘటన పై రైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. తమ గ్రామానికి చెందిన రైతులకు యూరియా బస్తాలు ఇవ్వమంటే రూల్స్ అంటాడు. కాళ్ళు మొక్కిన బస్తాలు ఇవ్వనని తెగేసి చెపుతాడు కానీ, తన బందువులకు ఇచ్చేటప్పుడు మాత్రం ఏ రూల్స్ తనకి ఉండవు. ఏ వ్యవహారం పై గ్రామ రైతులు తీవ్ర ఆగ్రహం తో ఉన్నారు. ఏ చర్య పై అధికారులు తక్షణమే స్పందించి కాటం రాజు పై తగిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న వ్యవసాయ శాఖ పై అధికారులు, స్థానిక ఏఓ మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహారిస్తున్నాడని రైతులలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరించకుండా చూడాలని రైతులు పై అధికారులను కోరుకుంటున్నారు.



## చికెన్, మటన్ సెంటర్ వ్యాపారస్తులతో సమావేశం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పురపాలక నందు సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ అధ్యక్షతన పట్టణంలోని చికెన్, మటన్ వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి సమావేశంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా చికెన్ మటన్ ,ఇతర నాన్ వెజ్ విక్రయాలు జరపవద్దని ఆదేశించారు. అలాగే ప్రతి ఒక్కరు వ్యాపార లైసెన్స్ తీసుకోవాలని అదేవిధంగా పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇట్టి సమావేశంలో ఎన్విరాంన్మెంట్ ఇంజనీర్ సక్కు, జవాన్లు శరత్, వెంకటయ్య, రాములు, సురేష్ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత సేవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీ 18 వ వార్డులో స్వచ్ఛత సేవ కార్యక్రమంలో పాల్గొన్న 18వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ వి. అంజిగౌడ్. అంజి గౌడ్ మాట్లాడుతూ.. తన వార్డు అంటే తనకు ఎంతో ఇష్టమని ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలు తీర్చే బాధ్యత నాదని తెలియజేసినారు. మున్సిపల్ సిబ్బందికి ఎప్పుడు తన వార్డు గురించి సమస్యలు ఉంటే చెప్పుకుంటూ పరిష్కారం చేస్తాడని వార్డు ప్రజలు తెలియజేసినారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

- వెల్జర్ల పాఠశాలకు నూతన బోరు వసతి
- పాఠశాలకు సరిపడిన నీరు లభ్యం
- సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 22 :**




పాఠశాల విద్యార్థుల దాహార్తి తీర్చడానికి పాఠశాలలు నూతన బోర్ వసతి. షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వెలిజర్ల గ్రామ పర్యటన సందర్భంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం, పాఠశాలలో నీటి సమస్య ఉందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాఠశాలను సందర్శించి వీలైనంత త్వరగా మంచి నీటి ఏర్పాటుకు పాఠశాలలో బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం సోమవారం గ్రామస్తులు ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో బోరు ప్రారంభించారు.

భారీగా నీటి జలాలు సరిపడిన రావడంతో గ్రామస్తులు ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల మౌలిక వసతుల ఏర్పాటు పట్ల , సమస్యలపట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చూపించే చొరవ గొప్పదని వారు రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వెలిజర్ల మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ అనిమి శివరాజ్ గౌడ్, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు పాట్లవత్ సంతోష్ నాయక్, దొడ్లల శేఖర్, కావాలి లక్ష్మయ్య, శివ, (జెట్లీ)అనిమి మహేష్,మంగలి సురేష్, దొడ్డి అభిషేక్, కావాలి వెంకటేష్, యుగేందర్, ప్రధానోపాధ్యాయుడు ఇమానియల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్నకు అభినందనలు తెలియజేసిన మాజీ కౌన్సిలర్

**జయభేరి, దేవరకొండ :**

MLC తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ (TRP) పెట్టిన సందర్భంగా దేవరకొండ మాజీ కౌన్సిలర్ వీరమోని అంజి గౌడ్ తీన్మార్ మల్లన్న కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసినారు. బీసీల రాజ్యాధికారం కోసం పోరాడుతున్న మల్లన్న కి మా మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో TRP వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్ గౌడ్ ,TRP ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, బంధారపు నరసయ్య గౌడ్, కోట్ల వాసుదేవ్, భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్, బొడ్డు పల్లి చంద్రశేఖర్, భీమగోని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 22:**

తుర్కపల్లి మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగను తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయం వద్ద గ్రామ మహిళలు బతుకమ్మను రంగురంగుల పూలతో పేర్చి ఆటపాటలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకే రకమైన కొత్త పట్టు చీరలు ధరించి సాంప్రదాయ దుస్తులతో బతకమ్మ పాటలతో పండుగ వైభవాన్ని పెంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 విప్లవత్మాకమైన అడుగు

**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 22ఛ**

దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) శ్లాబులపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. జీఎస్టీలో చేపట్టిన క్రమబద్ధీకరణను ఆయన స్వాగతించారు. సరళమైన, న్యాయమైన పన్నుల వ్యవస్థను రూపొందించే దిశగా ఇది ఒక విప్లవాత్మక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కొత్త విధానం వల్ల వస్తువులు, సేవలు ప్రతి పౌరుడికి మరింత సులభంగా, అందుబాటు ధరల్లో లభించేందుకు మార్గం సుగమం అవుతుందని జగన్ పేర్కొన్నారు. "జీఎస్టీ పునర్నిర్మాణం సరళమైన, న్యాయమైన పన్ను వ్యవస్థ వైపు ఒక విప్లవాత్మక అడుగు. వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా, సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు ఎంతో తోడ్పడతాయి" అని ఆయన అన్నారు.అమలు ప్రక్రియలో తొలినాళ్లలో కొన్ని ఫిర్యాదులు, నిర్వహణలో లోపాలు ఉండవచ్చని అభిప్రాయపడుతూనే, ఇదొక నిరంతర ప్రక్రియ అని జగన్ తెలిపారు.

అంతిమంగా దీని ప్రయోజనాలు సామాన్య వినియోగదారులకు కచ్చితంగా చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇది కచ్చితంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి, మరింత పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది" అని ఆయన తన పోస్టులో వివరించారు.

## ఆర్టీసీ బస్టాండ్ ముందు కారు బీభత్సం

**జయభేరి, కరీంనగర్ :**

కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆదివారం రాత్రి ఓ కారు వేగంగా వచ్చి ఆంధ్రా బ్యాంక్ ముందున్న కాంక్రీట్ జెర్సీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం జెర్సీలో ఇరుక్కుపోయింది. స్థానికులు కారును బయటకు తీయగా, డ్రైవర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ముందు నుంచి రాంగ్ రూట్లో పరారయ్యాడు.



## తల్లిదండ్రులను కోల్పోయిన వారికి అండగా TMPSNMR యువసేన..

- నీలం మధు ముదిరాజ్ బాటలో గజ్వేల్ TMPS-NMR యువసేన
- 20,000/-వేల రూపాయలు ఆర్థిక సాయం

**జయభేరి, ములుగు, సెప్టెంబర్ 22 :**

నీలం మధు ముదిరాజ్ బాటలో TMPS NMR యువసేన, వారి ఆదేశాల మేరకు ములుగు మండలం లక్ష్మక్కపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు పిల్లలకు 20,000 ఆర్థిక సహాయం అందజేశారు. అన్నెబోయిన మల్లేష్ చంద్రకళ కు ఇద్దరు కుమారులు,గత కొన్ని సంవత్సరాల క్రితం తండ్రి మరణించడం వారం రోజుల కింద వాళ్ల అమ్మ కూడా అనారోగ్యంతో మరణించారు, వారికి కుమారులు మాధక్రిష్ణ, కన్నయ్య ఉన్నారు. విద్య పరంగా తనవంతుగా ఈ సహాయాన్ని TMPSNMR యువసేన నాయకుల ద్వారా పంపించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో TMPS రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, TMPS రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాశ బోయిన శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పరవేణి రంజిత్ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగని రవి, రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల గణేష్, Tmps రాష్ట్ర నాయకులు పల్లె బాబు, NMR యువసేన గజ్వేల్ ఇంచార్జ్ డాకూరి అర్జున్,శెట్టి శ్రీనివాస్ ఉప సర్పంచ్ జీడిచందు సంజయ్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శెట్టి బాలనరసింహులు, తాజా మాజీ సర్పంచ్ అన్నెబోయిన నరసింహులు, రామకృష్ణ, లక్ష్మణ్, పల్లె గణేష్, కృష్ణ ,హరీష్ ఎల్లయ్య ప్రభాకర్ ఇతరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం




**జయభేరి, వెంకటాపురం, సెప్టెంబర్ 22 :**

వెంకటాపురం మండలంలోని ఎదిర ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు బోధించుటకు బోధకుడు (ఇన్స్ట్రక్టర్)అలాగే ఆయా నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జివివి సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాగా బోధకుడు (ఇన్స్ట్రక్టర్) పోస్ట్ కోసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించాలని అలాగే ఆయా పోస్ట్ కోసం ఏడవ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈనెల 23 తేదీలోగా సాయంత్రం ఐదు గంటల వరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## మంటగలసి పోతున్న మానవత్వం..

- ఆస్తికోసం సొంత అన్ననే కడతేర్చిన తమ్ముడు. చిరుతపల్లి గ్రామంలో విషాద ఘటన.



**జయభేరి, వెంకటాపురం, సెప్టెంబర్ 22 :**

వెంకటాపురం మండలంలోని చిరుతపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఆస్తికోసం తన సొంత అన్ననే కడ తీర్చిన ఘటన మండలంలో కలకలం రేపుతుంది. ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.. చిరుతపల్లి గ్రామానికి చెందిన గొంది సాంబశివరావు మద్యానికి బానిసగా మారారు.కాగా తండ్రి ఒక్కడే తల్లులు వేరు మొదటి భార్య కొడుకు మాధవరావు కాగా రెండవ భార్య కొడుకు సాంబశివరావు.తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడంతో తల్లిదండ్రుల సంక్రమణ భూమిని సమానంగా పంచుకున్నారు.మద్యానికి బానిసగా మారిన సాంబశివరావు తన వాటా ఆస్తిని అమ్ముకుంటానని తరచూ అన్న మాధవరావుతో గొడవపడేవాడు. అమ్మకానికి అడ్డుపడుతున్నాడని భావించి మద్యం మత్తులో మధ్యాహ్న సమయంలో ఇరువురి మధ్య ఘర్షణ జరగడంతో గునపంతో బలంగా అన్న మాధవరావు తలపై కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందుతున్ని అదుపులోకి తీసుకున్నారు.మృతుడి చెల్లెలు కోరం నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మేనల్లుడిని హతమార్చిన పాస్టర్

**జయభేరి, తాడేపల్లిగూడెం:**

పెంటపాడు చర్చి సమీపంలో మేనల్లుడిని మేనమామ హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది.తాడేపల్లిగూడెం పెంటపాడు మండలం పెంటపాడు గ్రామం కొనాగర పేట చర్చి సమీపంలో మేనల్లుడు కెనాథ్ బాబును కొట్టి చంపిన మేనమామ గిరి బాబు అలియాస్ జానుబాబు (పాస్టర్). మేనల్లుడు కెనాథ్ బాబు మద్యానికి బానిస అవడంతో తరచూ అమ్మతో, మేనమామతో గొడవలు పడుతూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి మద్యం సేవించి తల్లితో గొడవ పడుతూ ఉండంగా కెనాద్ బాబు, జానుబాబు తో ఘర్షణ పడ్డాడు. ఈ క్రమంలో జానుబాబు (పాస్టర్ ) కత్తితో కెనాథ్ బాబు పై దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని హ్యత్య కాపాడిన వ్యక్తిని స్థానిక తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్ కి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. హత్య చేసిన గిరి బాబు అలియాస్ జానుబాబు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు . పెంటపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రైతులకు అండగా సి పిఎం పార్టీ నాయకులు

- రైతుల కోసం కదిలిన ఎర్ర సైన్యం
- రైతులకు ఆపదొస్తే క్షణాల్లో ముందుంటాం
- ఆర్ఆర్ఆర్ మార్కింగ్ వెంటనే తొలగించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 22 :**



తెలంగాణ రాష్ట్రంలో 8 జిల్లాలు 32 మండలాలు 163 గ్రామాలు గుండా పోతున్న( ఆర్ ఆర్ ఆర్ )రీజనల్ రింగ్ రోడ్డు. మార్ఫింగ్ను మార్చి పాత పద్ధతి ప్రకారమే నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో స్థానిక సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ; రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో రైతులతో గ్రామసభ నిర్వహించిన తర్వాత గ్రామ ప్రజలకు ఆమోదం మేరకు ప్రజా అవసరాలకు అవసరంలేని భూములను ప్రభుత్వం తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని అన్నారు.

పచ్చని పొలాలను తీసుకొని రైతులను ఇబ్బందుల గురి చేయొద్దని అయ్యవారిపల్లి చించోడు భీమారం ఉప్పరి గడ్డ తండాలో త్రిబుల్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్ వస్తున్న నేపథ్యంలో సిపిఎం నాయకులు ప్రదేశాన్ని రైతులతో కలిసి సందర్శించారు. సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ మాట్లాడుతూ; గ్రామంలోని వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించతల పెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ ను మార్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ షాద్ నగర్ కమిటీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని రైతులు ఆధర్య పడొద్దు అని అండగా ఉంటామని అన్నారు. గతంలో చేసిన మార్ఫింగ్ ప్రకారమే రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వారు అన్నారు గతంలో 472 సర్వే నంబర్లు సర్వే జరిగింది పాత పద్ధతి ప్రకారం అయితే ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు అదికాకుండా ప్రస్తుతం కొత్తగా సర్వే నంబర్ 486. నుంచి.499. వరకు మరియు 504..689 వరకు మొత్తం 37 సర్వే నంబర్లు రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని చెప్పడం సరైనది కాదన్నారు, కానీ నేడు వ్యవసాయ పొలాల మీదుగా రహ దారి నిర్మాణం చేపట్టాలని సర్వే నంబర్లను ఎంపిక చేయడం సరికాదన్నారు. గ్రామంలో మొత్తం చిన్న సన్నకారు రైతులే ఎక్కువమంది ఉన్నారని, 300 మంది రైతులు రోడ్డున పడే అవకాశం ఉంది కాబట్టి ఇట్టి మార్ఫింగ్ పాత పద్ధతి ప్రకారం చేసి రైతులకు అన్యాయం జరగకుండా చేయాలి 300 ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్ ద్వారా రైతులు కోల్పోతున్నారు. ఎకరాల భూమిని విత్తనాలు ద్వారా రైతులు భూమిని ఒకరికి ఒక ఎకరం భూమి కూడా లేదని, అలాంటప్పుడు గ్రామం మీదుగా రహదారిని ఎలా వేస్తారని ప్రశ్నించారు. షాద్ నగర్ పరిధిలోని భీమారం, చించోడు, అయ్యవారిపల్లి, ఉప్పరిగడ్డ, కేశంపేట్ మండలంలో తొమ్మిది రేకుల, నిర్ధావెల్లి, కొందుర్గు మండలంలో చెరుకుపల్లి, వనంపల్లి, తుంపల్లి, ఆగిరాల, తంగళ్ళపల్లి, గంగన్నగూడ, గ్రామాలలో ఆర్ఆర్ఆర్ పాత అలైన్మెంట్ ప్రకారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే మార్పు చేయాలని కోరారు. ఇట్టి సమస్యలను వెంటనే ఉన్నత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ చిన్నసన్నకారుల రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి ఎన్. రాజు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్, సాయిబాబు, ఈశ్వర్, కుర్మయ్య, పద్మారెడ్డి, మహమ్మద్ బాబు, శ్రీకాంత్, కావలి రాజు, గ్రామ రైతులు సుదర్శన్ రెడ్డి, వెంకటయ్య, చంద్రకాంత్, రజనీకాంత్, ఎం. సత్యం తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

- క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 22 :**



యువత క్రీడల్లో రాణించాలి. క్రీడల వలన శరీరానికి మెరుగుదల.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ స్టేడియంలో స్పెక్ట్రా గ్రూప్ కు చెందిన జగన్ మోహన్ ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో పలు గ్రామీన ప్రాంతాల నుండి 48 టీమ్ లు పాల్గొంటున్నాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో 15 రోజులపాటు మ్యాచ్ లు ఆడానున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ; క్రికెట్ స్టేడియం అభివృద్ధికి రెండు కోట్ల 70 లక్షలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలను అలవాటు చేసుకోవాలన్నారు. క్రీడలతో శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉత్సాహం కలుగుతుందన్నారు.టోర్నమెంట్ల ద్వారా గ్రామీణ స్థాయిలోని క్రీడాకారులను వెలికి తీస్తామన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఉత్తమ ప్రతిభ కనభరచిన క్రీడాకారులకు హెచ్ సి ఏ ఆధ్వర్యంలో అర్హత పరీక్షలను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారుల అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,అగ్గనూరు విశ్వం,కాంగ్రెస్ నాయకులు జమ్మద్ ఖాన్, బాలరాజ్,అసద్, ముబారక్ అలీ ఖాన్, షాద్ నగర్ క్రికెట్ అసోసియేషన్ చీఫ్ పట్రాన్ ఎండి. కబీర్ అహ్మద్, అధ్యక్షుడు రవితేజ (చిన్న),మేనేజ్మెంట్ మున్నా, మతిన్, టిప్పు, శివ, మహామూద్,ఆయస్, గోపాల్ రెడ్డి, లక్ష్మణ్, కేశవ్, షరీఫ్, జోహెబ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ మెన్స్ అసోసియేషన్ వారి వైభవంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

- ముఖ్య అతిధిగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు

**జయభేరి, పరవాడ:**



పరవాడ గ్రామంలో యంగ్ మెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గ దేవి నవరాత్రులు మహోత్సవాలు సందర్భంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం పరవాడ మాజీ సర్పంచ్,అసోసియేషన్ వ్యవస్థాపకులు చుక్కా రాము నాయుడు దంపతులు చేతులు మీదుగా నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా చుక్కా రామునాయుడు మాట్లాడుతూ దుర్గ మాత ఆశీశులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంకు ముఖ్య అతిధిగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మాజీ సర్పంచ్ పైల అప్పారావు, గ్రామ వార్డు మెంబెర్స్ పోతల అప్పలనాయుడు, గండి ఈశ్వరరావు, చుక్కా వెంకటలక్ష్మి, పయిల అప్పలనాయుడు సత్యవేణి, టీడీపీ సీనియర్ నాయకుడు పైల రామచంద్రరావు, అసోసియేషన్ పెద్దలు రొంగలి అప్పలనాయుడు, గండి శ్రీనివాసరావు, కుంద్రపు చినబాబు, పరవాడ జగదీష్, చుక్కా నోమో, గండి సన్యాసిరావు, రెడ్డి నారాయణరావు బీజేపీ నాయుకులు కుంద్రపు సోమునాయుడు, గండి నమోబాబు, కూటమి నాయుకులు రెడ్డి శ్రీనివాసరావు, బొద్ధపు అయ్యాబాబు, చీపురుపల్లి సన్యాసిరావు, గండి గోవింద్,గండి మహేష్,బొద్దు కోటిబాబు, బండారు రాజు, అసోసియేషన్ సభ్యులు గండి సురేష్,బొద్దు బుజ్జి, చుక్కా వాసు,బండారు ఆనంద్,చుక్కా గోపి, ద్వారపూడి శ్రీనివాసరావు, రెడ్డి సింహాచలం, సిద్ధనాతి దేముడు, చుక్కా అప్పలనాయుడు, బొద్దు శ్రీధర్, తేలు రమణాజీ, ఆడారి అప్పారావు, గండి చంద్ర రావు, రాజాన రమణ, గండి అప్పారావు,చుక్కా పైడిం నాయుడు, రాజాన దివాకర్, చుక్కా కుమార్, అధిక సంఖ్యలో భవానీలు, మహిళలలు పాల్గొన్నారు.

## ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటా..

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని హెచ్ బీ కాలనీ ఫేజ్ 1 మెయిన్ రోడ్డులో మంచి నీటి పాత పైప్ లైన్ పగిలి మంచినీటిలో మురుగు నీరు కలిసి కలుషిత నీరు రావడంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డీఐ పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గారు కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, కాలనీ ప్రెసిడెంట్ శివరాం ప్రసాద్, గోవింద రెడ్డి, ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు బోదాసు లక్ష్మీ నారాయణ, నేమూరి మహేష్ గౌడ్, రమణ, శివ, దుర్గయ్య, బాబూరావు, నరేష్, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి, కాలనీవాసులు పాల్గొన్నారు.



## లంబాడీలు గిరిజనులే, వలసవాదులు కారని చరిత్ర

**జయభేరి, దేవరకొండ :**

గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బబురామ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీలు గిరిజనులే, వలసవాదులు కారని చరిత్ర సాక్ష్యంగా స్పష్టం చేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ.. కొంతమంది రాజకీయ వర్గాలు, సోషల్ మీడియా వేదికలపై లంబాడీలు వలసవాదులని, గిరిజనుల కాదని ప్రచారం చేస్తూ గిరిజన సమాజంలో విభజన సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చరిత్రను వక్రీకరించే, గిరిజనుల మధ్య వైరం పెంచే, రాజ్యాంగ విలువలను దెబ్బతీసే దుష్ప్రచారం. చరిత్ర చెబుతోంది – గోర్ బంజారాలు పృథ్వీరాజ్ చౌహాన్ సైన్యంలో యోధులుగా పోరాడిన ధీరులు. మొఘల్ దాడుల అనంతరం అడవుల్లో తండా జీవన విధానం కొనసాగించి, రవాణా, వ్యాపారం ప్రధానాధారంగా జీవించారు. బ్రిటీష్ పాలనలో రైలు మార్గాలు, జాతీయ రహదారులు నిర్మించడంతో బంజారాల జీవనోపాధి పూర్తిగా ధ్వంసమైంది. 1857 స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష్ సంపద తరలింపును అడ్డుకోవడంలో బంజారాలు కీలక పాత్ర పోషించాయి. దానికి ప్రతీకారంగా బ్రిటీష్ ప్రభుత్వం క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ 1871 కింద వారిని నేరస్తులుగా ప్రకటించింది. అయినప్పటికీ అధికారిక రికార్డుల్లో వారిని గిరిజన తెగలుగా గుర్తించింది. హైదరాబాద్ సంస్థానంలో, మద్రాసు ప్రెసిడెన్సీలో లంబాడీలు/సుగాలీలు ఎస్టీ జాబితాలో చేర్చబడ్డారు. 1976లో పార్లమెంట్ ఆమోదించిన ఏరియా రిస్ట్రిక్షన్ రిమూవల్ బిల్లు ద్వారా తెలంగాణ లంబాడీలకు తిరిగి ఎస్టీ హోదా పునరుద్ధరించబడింది. ఇది కొత్త హక్కు కాదు – చారిత్రక న్యాయం సాధన మాత్రమే. రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది – ఆర్టికల్ 14 ప్రతి పౌరుడికి సమాన హక్కు ఇస్తుంది. ఆర్టికల్ 46 బలహీన వర్గాలను రక్షించి, అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంచుతుంది. అలాంటి సందర్భంలో లంబాడీలను వలసవాదులుగా చూపించే వ్యాఖ్యలు, ప్రచారాలు రాజ్యాంగ విరుద్ధం.

**గిరిజన సమాజ ఐక్యతను కాపాడడానికి డిమాండ్లు:**

లంబాడీలపై వలసవాదుల ముద్ర వేసే వ్యాఖ్యలపై ప్రభుత్వం అధికారిక ఖండన ప్రకటన చేయాలి. గిరిజన వర్గాల మధ్య చిచ్చు పెట్టే సోషల్ మీడియా పోస్టులు, రాజకీయ ప్రసంగాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. గిరిజన చరిత్ర, తండా సంస్కృతి, గిరిజన హోదాను విద్యా పాఠ్యాంశాలలో చేర్చి విద్యార్థులకు అవగాహన కల్పించాలి. గిరిజన సంక్షేమ నిధుల వినియోగంపై స్వతంత్ర ఆడిట్ జరిపి నివేదికను ప్రజలకు అందుబాటులో పెట్టాలి. గిరిజన ఐక్యతను కాపాడే అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహించాలి. “లంబాడీలు గిరిజనులే, వలసవాదులు కారని చరిత్ర చెబుతోంది. దేశంలోని చివరి గిరిజనుడు అభివృద్ధి చెందే వరకు పోరాటం కొనసాగుతుంది.ఆయన అన్నారు.

## భారీ వర్షానికి పలు కాలనీలు జలమయం

**జయభేరి, మేడ్చల్:**

ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హయత్ నగర్ మండలంలో మునగనూరు, బంజారా కాలనీలు నీట మునిగాయి. భారీ వర్షానికి కాలనీలు మొత్తం అస్తవ్యస్తంగా మారాయి. వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. నీట మునిగిన హయత్ నగర్ లోని బంజారాకాలనీ పరిస్థితిని ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జీవన్ రెడ్డి పరిశీలించారు. కాలనీలోకి వరద రావడానికి ప్రదానం కారణం ఏంటి...సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అధికారులు సహాయక చర్యలు లో పాల్గొంటున్నారు.

# జీఎస్టీ 2.0 ఎఫెక్ట్

## భారీగా తగ్గనున్న కార్లు, టూవీలర్ ధరలు

**జయభేరి, ముంబై, సెప్టెంబర్ 22 :**





దేశవ్యాప్తంగా వాహన కొనుగోలుదారులకు శుభ వార్త. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జీఎస్టీ 2.0 (వస్తు, సేవల పన్ను) సవరణలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ కొత్త పన్ను విధానంతో కార్లు, ద్విచక్ర వాహనాల ధరలు భారీగా తగ్గాయి. ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలన్నీ పన్ను తగ్గింపు ప్రయోజనాలను నేరుగా కస్టమర్లకు బదిలీ చేస్తుండటంతో, వాహన రంగంలో అతిపెద్ద ధరల తగ్గింపు నమోదవుతోంది. సాధారణ ఎంట్రీలెవల్ హ్యాచ్‌బ్యాక్‌లపై సుమారు రూ. 40,000 నుంచి మొదలుకొని, ప్రీమియం లగ్జరీ ఎస్‌యూవీలపై ఏకంగా రూ. 30 లక్షల వరకు ధరలు దిగిరావడం విశేషం. దీంతో కొత్త వాహనం కొనాలనుకునే వారికి ఇది సరైన సమయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**350సీసీ లోపు బైక్‌లపై భారీ ఊరట**

భారతదేశంలో దాదాపు 98 శాతం మార్కెట్ వాటా ఉన్న 350సీసీ లోపు స్కూటర్లు, మోటార్‌సైకిళ్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. దీంతో హీరో స్ప్లెండర్, హోండా యాక్టివా, బజాజ్ పల్సర్, టీవీఎస్ అపాచీ, రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350 వంటి అత్యంత ప్రజాదరణ పొందిన మోడళ్ల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. హోండా తన యాక్టివాపై సుమారు రూ. 7,874, సీబీ350 బైక్‌పై రూ. 18,887 వరకు తగ్గింపును ప్రకటించింది. భారతీయ రోడ్లపై రాజసం ఒలకబోసే మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ తమ వినియోగదారులకు భారీ ప్రయోజనాలను అందించనున్నాయి. ముఖ్యంగా ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో ఈ రెండు కంపెనీల కార్ల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి.

**మహీంద్రా:**

**ఎక్స్‌యూవీ 3XO:** పెట్రోల్ వేరియంట్‌పై రూ.1.40 లక్షలు, డీజిల్ వేరియంట్‌పై రూ.1.56 లక్షల వరకు ధర తగ్గనుంది.

**స్కార్పియో ఎన్:** ఎంతో ఆదరణ పొందిన ఈ మోడల్‌పై రూ.1.45 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చు.

**ఎక్స్‌యూవీ 700:** టెక్నాలజీ, సేఫ్టీకి పెట్టింది పేరైన ఈ ఎస్‌యూవీ ధర రూ.1.43 లక్షలు తగ్గనుంది.

**థార్:** ఆఫ్‌రోడింగ్ ప్రియుల కలల వాహనం థార్ ధర రూ.1.35 లక్షల వరకు, థార్ రాక్స్ వేరియంట్ ధర రూ.1.33 లక్షల వరకు దిగిరానుంది.

**బొలెరో నియో:** రూ.1.27 లక్షలు, స్కార్పియో క్లాసిక్: రూ.1.01 లక్షల మేర చౌకగా లభించనున్నాయి.

**టాటా మోటార్స్:**

భద్రత, డిజైన్ విషయంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన టాటా మోటార్స్ కూడా తన పోర్ట్‌ఫోలియోలోని దాదాపు అన్ని కార్లపై ధరలను తగ్గించనుంది.

**నెక్సాన్:** భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కాంపాక్ట్ ఎస్‌యూవీలలో ఒకటైన నెక్సాన్‌పై గరిష్టంగా రూ.1.55 లక్షల తగ్గింపు ఉండనుంది.

**హారియర్, సఫారీ:** ఈ ప్రీమియం ఎస్‌యూవీ ద్వయంపై వరుసగా రూ.1.40 లక్షలు, రూ.1.45 లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి.

**ఆల్ట్రోజ్:** ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ సెగ్మెంట్‌లో తనదైన ముద్ర వేసిన ఆల్ట్రోజ్‌పై రూ.1.10 లక్షల ప్రయోజనం లభించనుంది.

**పంచ్:** రూ.85,000, టిగోర్: రూ.80,000, టియాగో: రూ.75,000 చొప్పున ధరలు తగ్గనున్నాయి.

త్వరలో మార్కెట్లోకి రానున్న కర్వ్ మోడల్‌పై కూడా రూ.65,000 వరకు తగ్గింపు ఉంటుందని అంచనా.

సామాన్యుడి కారు..

**హ్యుందాయ్:**

**టూసాన్:** ఈ ప్రీమియం ఎస్‌యూవీపై గరిష్టంగా రూ.2.4 లక్షల తగ్గింపు లభించనుంది.

**వెన్యూ:** రూ.1.23 లక్షలు, ఐ20: రూ.98,053 వరకు ధరలు తగ్గనున్నాయి. ఈ మోడళ్ల NLine వేరియంట్లపై కూడా రూ. 1 లక్షకు పైగా తగ్గింపు ఉంది.

**క్రెటా:** మధ్యతరగతి ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను ఏలుతున్న క్రెటాపై రూ.72,145 తగ్గింపు ఉండనుంది.

**ఎక్స్‌టర్:** రూ.89,209, ఆరా: రూ.78,465, **గ్రాండ్ ఐ10 నియోస్:** రూ.73,808, అల్కాజార్: రూ.75,376 చొప్పున ధరలు తగ్గనున్నాయి.

**కియా:**

**కార్నివాల్:** కియా లైనప్‌లోనే అత్యంత ఖరీదైన ఈ లగ్జరీ ఎంపీవీపై ఊహించని విధంగా రూ.4.48 లక్షల భారీ తగ్గింపు లభించనుంది.

**సిరోస్:** రూ.1.86 లక్షలు, సోనెట్ : రూ.1.64 లక్షల వరకు చౌకగా లభించనున్నాయి.

**సెల్టోస్:** రూ.75,372, కారెన్స్ క్లావిస్: రూ.78,674, **కారెన్స్:** రూ.48,513 మేర ధరలు తగ్గనున్నాయి.

జపనీస్ బ్రాండ్లపై నమ్మకమైన ఆఫర్లు: నాణ్యత, విశ్వసనీయతకు మారుపేరైన జపనీస్ కార్ల కంపెనీలు కూడా ఈ ధరల తగ్గింపుల పండుగలో పాలుపంచుకోనున్నాయి.

**మారుతీ సుజుకీ:**

భారతదేశంలో అత్యధిక మార్కెట్ వాటా కలిగిన మారుతీ సుజుకీ తన ఎంట్రీలెవల్ కార్ల నుంచి ప్రీమియం మోడళ్ల వరకు అన్నింటిపైనా ధరలను తగ్గించనుంది. దీంతో సొంత కారు ఉండాలనే సామాన్యుడి కల మరింత సులభంగా నెరవేరనుంది.

**ఇన్విక్టో:** మారుతీ లైనప్‌లోనే అత్యంత ఖరీదైన ఈ ఎంపీవీపై ఏకంగా రూ.2.25 లక్షల తగ్గింపు లభించనుంది.

**జిమ్నీ:** ఆఫ్‌రోడింగ్ సామర్థ్యమున్న ఈ చిన్న ఎస్‌యూవీ ధర రూ.1.14 లక్షలు తగ్గనుంది.

**బ్రెజా:** కాంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్లో టాప్ సెల్లర్ అయిన బ్రెజాపై రూ.78,000 వరకు ఆదా చేయవచ్చు.

**ఫ్రాంక్స్:** రూ.68,000, బాలెనో: రూ.60,000, **డిజైర్:** రూ.61,000, స్విఫ్ట్: రూ.58,000 చొప్పున ధరలు దిగిరానున్నాయి.

**బడ్జెట్ కార్లయిన వ్యాగన్‌ఆర్:** రూ.57,000, **సెలెరియో:** రూ.50,000, ఆల్టో కె10: రూ.40,000, **ఎస్‌ప్రెస్సో:** రూ.38,000 వరకు చౌకగా లభించనున్నాయి.

**ఎంపీవీలైన ఎర్టిగా:** రూ.41,000, ఎక్స్‌ఎల్6: రూ.35,000 మేర ధరలు తగ్గనున్నాయి.

**కొరియన్ హవా.. హ్యుందాయ్, కియా మోడళ్లపై భారీ ఆఫర్లు:** ఆధునిక డిజైన్, ఫీచర్లతో భారత మార్కెట్లో దూసుకుపోతున్న హ్యుందాయ్, కియా కంపెనీలు కూడా తమ వినియోగదారులకు జీఎస్టీ 2.0 ప్రయోజనాలను అందించనున్నాయి.

**టయోటా:**

**ఫార్చ్యూనర్:** ఎస్‌యూవీ సెగ్మెంట్ కింగ్‌గా పేరుగాంచిన ఫార్చ్యూనర్‌పై ఏకంగా రూ.3.49 లక్షల భారీ తగ్గింపు లభించనుంది. లెజెండర్ వేరియంట్‌పై కూడా రూ.3.34 లక్షల కోత ఉండనుంది.

**వెల్‌ఫైర్:** ఈ లగ్జరీ ఎంపీవీ ధర రూ.2.78 లక్షలు తగ్గనుంది.

**ఇన్నోవా క్రిస్టా:** రూ.1.80 లక్షలు, ఇన్నోవా హైక్రాస్: రూ.1.15 లక్షలు చౌకగా లభించనున్నాయి.

**హిలక్స్:** రూ.2.52 లక్షలు, క్యామ్రీ: రూ.1.01 లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి.

**హోండా:** హోండా తన ప్రముఖ మోడళ్లపై రూ.95,500 వరకు ప్రయోజనాలను అందించనుంది. అమేజ్, ఎలివేట్, సిటీ వంటి కార్ల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి.

**నిస్సాన్:** నిస్సాన్ మాగ్నైట్ కారు ధర రూ.1 లక్ష వరకు తగ్గనుంది. దీంతో దీని బేస్ వేరియంట్ ధర రూ.6 లక్షల లోపుకే లభించే అవకాశం ఉంది.

యూరోపియన్ కార్లపై ఆకర్షణీయమైన డీల్స్:

**స్కోడా:** పండుగ ఆఫర్లతో కలిపి స్కోడా కార్లపై భారీ ప్రయోజనాలు అందనున్నాయి.

**కొడియాక్:** జీఎస్టీ తగ్గింపు రూ.3.3 లక్షలతో పాటు, పండుగ ఆఫర్లు రూ.2.5 లక్షలు కలిపి మొత్తం రూ.5.8 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చు.

**కుషాక్, స్లావియా:** ఈ మోడళ్లపై కూడా జీఎస్టీ తగ్గింపుతో పాటు పండుగ ఆఫర్లు కలిపి భారీ ప్రయోజనాలు ఉన్నాయి.

**రెనాల్ట్:** రెనాల్ట్ కైగర్ మోడల్‌పై రూ.96,395 వరకు తగ్గింపు లభించనుంది.

**లగ్జరీ కల.. రేంజ్ రోవర్‌పై కనీవినీ ఎరుగని తగ్గింపు:** లగ్జరీ కార్ల సెగ్మెంట్‌లో అతిపెద్ద సంచలనం రేంజ్ రోవర్ సృష్టించనుంది. ఈ కార్ల ధరలు ఏకంగా రూ.30 లక్షలకు పైగా తగ్గనున్నాయి.

**రేంజ్ రోవర్ 4.4P SV LWB:** ఈ ఫ్లాగ్‌షిప్ మోడల్‌పై గరిష్టంగా రూ.30.4 లక్షల తగ్గింపు లభించనుంది.

**రేంజ్ రోవర్ 3.0D SV LWB:** రూ.27.4 లక్షల వరకు ధర తగ్గనుంది.

**డిఫెండర్:** ఈ ఐకానిక్ ఎస్‌యూవీపై రూ.18.6 లక్షల వరకు, రేంజ్ రోవర్ స్పోర్ట్ మోడల్‌పై రూ.19.7 లక్షల వరకు ప్రయోజనం లభించనుంది. డిస్కవరీ, వెలార్, ఎవోక్ వంటి ఇతర మోడళ్లపై కూడా రూ.4.6 లక్షల నుంచి రూ.9.9 లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి.

# మరింత ఘనంగా మేడారం జాతర

- ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన సంప్రదాయమైన శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతరను మరింత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. జాతర ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రి నేడు ప్రత్యక్షంగా మేడారం క్షేత్ర స్థాయి సందర్శించనున్నారు.

**జయభేరి, హైదరాబాద్ :**



మేడారం జాతర కోసం గతంలో తాత్కాలిక ఏర్పాట్లు జరిగేవి. మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనుల కోసం వంద రోజుల కార్యాచరణను నిర్దేశించిన ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించనున్నారు. మేడారం పూజరులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై మేడారంలో సమీక్షిస్తారు.

ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగవద్దనే కృతనిశ్చయంతో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతి నిర్మాణం, ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో ప్రభుత్వం చేపట్టనుంది. నిర్మాణాల్లో విలువైన గ్రానైట్, లైమ్‌స్టోన్ రాళ్లను వాడనున్నారు. పురాతన ఆలయాల పునఃనిర్మాణం, ప్రసిద్ధ ఆలయాల అభివృద్ధి పనుల్లో ప్రసిద్ధుడైన స్తపతి ఈమని శివనాగిరెడ్డి సేవలను మేడారం అభివృద్ధి పనులకు ప్రభుత్వం వినియోగించుకుంటోంది.

గతంలో ముఖ్యమంత్రులు, మంత్రులు జాతరకు వెళ్లడం, దర్శనాలతో సరిపుచ్చేవారు. ఈసారి అందుకు భిన్నంగా ప్రపంచ పటంలో జాతరకు మరింత వన్నె తేవాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. ఆదివాసీల సంప్రదాయాలు, ఆకాంక్షలకు అద్దంపట్టేలా మేడారం జాతరను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని ఇటీవలే అధికారులను ఆదేశించారు.

రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగింది. వారాంతం, ఇతర సెలవు దినాల్లో ఈ రద్దీ మరింత పెరుగుతోంది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన వసతి, సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. మేడారం అభివృద్ధి పనులతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేయటంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రభుత్వం ఊతమివ్వనుంది. ఫలితంగా మేడారం సమీపంలో ఉన్న రామప్ప, ఇతర ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.



# రోజూ వాడే వంట నూనెలకు బదులుగా ఆవనూనె తో అద్భుత పలితాలు

- రోజూ వాడే వంట నూనెలకు బదులుగా ఆవనూనె తో అద్భుత పలితాలు పొందవచ్చు..!

ఆవాలను మనం నిత్యం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. కూరలకు పోపు పెట్టేందుకు ఆవాలను వాడుతారు. ఇవి వేయడం వల్ల కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆవాలను ఊరగాయ పచ్చళ్ల తయారీలోనూ ఉపయోగిస్తారు. ఆవాలను మనం నిత్యం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. కూరలకు పోపు పెట్టేందుకు ఆవాలను వాడుతారు. ఇవి వేయడం వల్ల కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆవాలను ఊరగాయ పచ్చళ్ల తయారీలోనూ ఉపయోగిస్తారు. అయితే ఆవాల నుంచి తీసే నూనెను కూడా కొందరు ఉపయోగిస్తుంటారు. ఆవ నూనెను కేవలం భారతీయులు మాత్రమే కాకుండా ఆసియా, ఐరోపా వంటి కొన్ని దేశాలకు చెందిన ప్రజలు కూడా ఎక్కువగానే ఉపయోగిస్తుంటారు. ఆవ నూనె ఘాటైన వాసనను కలిగి ఉంటుంది. కనుక దీన్ని ఉపయోగించేందుకు చాలా మంది అంతగా ఇష్టపడరు. కానీ ఆవనూనె మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఆవ నూనెలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమెగా 3, ఒమెగా 6 కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు రాకుండా అడ్డుకుంటాయి. ఆవనూనెలో ఆల్ఫా లినోలినిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని వాపులను తగ్గిస్తుంది.

**చర్మ సమస్యలకు..**


ఆవనూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇందులో అల్లైల్ ఐసోథయోసయనేట్ అనే సమ్మేళనం ఉంటుంది. దీని వల్లే ఆవనూనె ఘాటైన వాసనను కలిగి ఉంటుంది. ఈ సమ్మేళనం ఉండడం వల్ల ఆవనూనె యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక ఆవనూనెను రాస్తుంటే చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. గజ్జి, తామర వంటి చర్మ సమస్యల నుంచి బయట పడవచ్చు. ఆవనూనెలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఇతర సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. కనుక ఇవి శరీరంలోని వాపులను, నొప్పులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి బయట పడవచ్చు. ఆవనూనెను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థలో రసాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేస్తాయి. దీని వల్ల అజీర్తి తగ్గుతుంది. ఆకలి పెరుగుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. దీంతో పోషకాహార లోపం తగ్గుతుంది.

**శిరోజాల సంరక్షణకు..**

ఆవనూనెను మసాజ్ చేసేందుకు కూడా ఉపయోగిస్తారు. అనేక రకాల మసాజ్ థెరపీలలో ఆవనూనెను వాడుతారు. దీన్ని శరీరానికి రాసి మర్దనా చేయడం వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మానికి సహజసిద్ధంగా తేమ లభిస్తుంది. ఆవనూనెను శిరోజాలకు సైతం రాయవచ్చు. ఇది జుట్టును, కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆవనూనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి జుట్టు కుదుళ్లను సంరక్షిస్తాయి. జుట్టు కుదుళ్ల వద్ద ఉండే దురదను తగ్గిస్తాయి. దీంతోపాటు చుండ్రు సమస్య నుంచి బయట పడవచ్చు. ఆవనూనెను తరచూ ఉపయోగిస్తుంటే శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

**ఎలా వాడాలి..?**

ఆవనూనెను వంట చేసేందుకు ఉపయోగించవచ్చు. దీన్ని పలు రకాల కూరల్లో, ఊరగాయల తయారీలో వాడుతారు. వేపుళ్లకు కూడా ఉపయోగిస్తారు. కానీ ఆవనూనెతో వేపుళ్లు చేయకూడదు. ఆవనూనెను ఊరగాయల తయారీకి ఉపయోగించడం వల్ల ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంటాయి. పప్పు లాంటి కూరలను చేసినప్పుడు ఆవనూనెను వేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. ఆవనూనెను శరీరానికి బాగా పట్టించి మసాజ్ చేయాలి. గంట సేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా వారంలో కనీసం 1 లేదా 2 సార్లు చేస్తుంటే శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఆవ నూనెను నేరుగా తీసుకోలేరు. కానీ కూరల్లో లేదా సలాడ్స్ పై చల్లి తీసుకోవచ్చు. ఒక టేబుల్ స్పూన్ ఆవనూనెను తీసుకుంటే 124 క్యాలరీల శక్తి లభిస్తుంది. 14 గ్రాముల కొవ్వులు, విటమిన్ ఇ వంటి పోషకాలు లభిస్తాయి. ఆవనూనెను ఇలా ఉపయోగిస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు.





# 'కాంతార 2' చూసేందుకు మూడు కండిషన్స్!

విడుదలకు ముందే 'కాంతార చాప్టర్ 1సంచలనం సృష్టిస్తోంది. చిత్ర బృందం ప్లాన్ ప్రకారం ప్రమోషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సోమవారం రిలీజైన ట్రైలర్ కు ఊహించని స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది.'కాంతార చాప్టర్ 1' ట్రైలర్ రిలీజ్ తరువాత, బెంగళూరులో విలేకరుల సమావేశం జరిగింది. హీరో, దర్శకుడు రిషభ్ శెట్టితో సహా చిత్ర బృందం ఈ కార్యక్రమానికి హాజరైంది. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు హీరో రిషభ్ శెట్టి ఆసక్తికర సమాధానాలిచ్చారు. అయితే ఇదే సందర్భంగా రిషబ్ కు ఒక ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. అదేంటంటే.. కాంతార చాప్టర్ 1 కు సంబంధించి ఇటీవల సోషల్ మీడియాలో ఒక పోస్టర్ చక్కర్లు కొడుతోంది. అందులో లేవనెత్తిన అంశాలు తీవ్ర చర్చకు, వివాదానికి దారితీశాయి. 'కాంతార సినిమా చూడటానికి వచ్చే వారు మద్యం తాగకూడదు, పొగ తాగకూడదు, మాంసాహారం తినకూడదు' అని పోస్టర్‌లో రాసి ఉంది. తాజాగా ప్రెస్ మీట్ లో రిషబ్ శెట్టి ఈ విషయంపై స్పందించాడు. నెట్టింట వైరలవుతోన్న పోస్టర్ ఫేక్ అని క్లారిటీ ఇచ్చాడు. 'మనుషుల ఆహార పద్ధతులు, అలవాట్లను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. కాంతార సినిమా గురించి ఎవరో నకిలీ పోస్టర్‌ను క్రియేట్ చేశారు. అది మా దృష్టికి కూడా వచ్చింది. అయితే వారు వెంటనే ఆ పోస్టర్‌ను తొలగించి క్షమాపణలు చెప్పారు' అని రిషబ్ శెట్టి పేర్కొన్నాడు. "ఆ పోస్టర్ కి మా ప్రొడక్షన్ హౌస్ కి ఎలాంటి సంబంధం లేదు. మేము దానిని చూసి షాక్ అయ్యాము. ఎవరో దానిని నాకు పంపారు. నేను వెంటనే దానిని ప్రొడక్షన్ గ్రూప్ లో పెట్టాను. ఎవరు ఇలా చేస్తున్నారు? వారు ఎందుకు చేస్తున్నారు? దీని గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు? అని అడిగాను. ప్రతి ఒక్కరికీ వారి స్వంత జీవనశైలి ఉంటుంది. దానిని ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. ఒక సినిమా ట్రెండ్‌గా మారి, కథనం సెట్ అయినప్పుడు, కొంతమంది తమ సొంత ఆలోచనలను అందులోకి తీసుకు వస్తే, వారు నెట్టింట వైరలవుదామని భావించి ఇలా చేస్తారు. ఇది కూడా నిజమే. దీనికి నిర్మాణ సంస్థతో ఎటువంటి సంబంధం లేదు' అని రిషబ్ శెట్టి చెప్పుకొచ్చారు.

# వెంకటేశ్‌కు గోల్డెన్ ఫేజ్ స్టార్ట్



టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేశ్ మరోసారి తన సూపర్ ఫామ్‌ను చూపిస్తూ తన కెరీర్‌లో గోల్డెన్ ఫేజ్‌ను ప్రారంభించారు. మూవీ మొఘల్ డి.రామానాయుడు వారసుడిగా 'కలియుగ పాండవులు'తో వెండితెరకి ఎంట్రీ ఇచ్చిన వెంకీ, కొన్ని సంవత్సరాలుగా ఫ్యామిలీ ప్రేక్షకుల మన్ననలు పొందుతూ తనదైన స్థానం సంపాదించుకున్నారు. గత కొంత కాలంగా సరైన హిట్ లేక కాస్త నిరాశలో ఉన్న వెంకటేశ్, 2025 సంక్రాంతికి విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బంపర్ హిట్ కొట్టి తిరిగి ట్రాక్‌లోకి వచ్చారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్, రూ.300 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, తెలుగు సినిమా రికార్డుల్లో ఓ మైలురాయిగా నిలిచింది. ఈ సినిమాతో వెంకటేశ్ సీనియర్ హీరోల్లో ఈ స్థాయిలో కలెక్షన్లు రాబట్టిన తొలి నటుడిగా రికార్డ్ క్రియేట్ చేశారు. 2025 సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. బ్లాక్‌బస్టర్ విజయంతో మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి వచ్చిన వెంకటేశ్, ఇప్పుడు వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి హీరోగా, యువ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో ఓ కీలక పాత్ర కోసం వెంకటేశ్ అంగీకరించారు. ఈ సినిమా షూటింగ్‌ను అక్టోబర్ 20నుంచి ప్రారంభించబోతున్నారు. ఇక మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో కూడా వెంకటేశ్ ఓ ప్రాజెక్ట్ చేయనున్నారు. గతంలో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పనిచేయగా, ఇప్పుడిదే కాంబినేషన్ మళ్లీ తెరపైకి రానుంది. అక్టోబర్ 6 నుంచి షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమా పై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి.అంతేకాదు, సూపర్ హిట్ థ్రిల్లర్ సిరీస్‌కు కొనసాగింపుగా 'దృశ్యం 3' కూడా వెంకటేశ్ చేయనున్నారు. అదీ కాకుండా, నందమూరి బాలకృష్ణతో కలిసి ఓ మల్టీస్టారర్‌లో నటించడానికి కూడా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పలువురు యువ దర్శకులు కూడా వెంకటేశ్‌కు కథలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం.ఈ లైనప్ చూస్తుంటే, వెంకటేశ్ వచ్చే రెండు మూడేళ్లపాటు బిజీగా ఉండటం ఖాయం అని చెప్పొచ్చు. హిట్ ట్రాక్‌లోకి వచ్చిన వెంకీ మళ్లీ తన సత్తా నిరూపించుకుంటూ కొత్త తరానికి కూడా కనెక్ట్ అవుతున్నారు. మాస్ యాక్షన్ బాటలో కాకుండా, ఫ్యామిలీ ఎంటర్టైనర్లలోనే తన స్పెషల్ స్టైల్‌తో కొనసాగుతూ వేర్వేరు జనరేషన్‌లలో ఫ్యాన్ బేస్ సాధిస్తూ తనకంటూ ప్రత్యేకత చాటుకుంటున్నారు.

# గ్లామర్ షోతో సోషల్ మీడియా హీట్..



గ్లామర్ షో చేయడం మొదలుపెడితే నాకంటే బాగా ఎవరూ చేయలేరు అంటున్నారు తమన్నా. ఈ బ్యూటీ పెంచేస్తున్న హీట్‌కు థర్మామీటర్లు సైతం పేలిపోతున్నాయి. ఈమె గ్లామర్ షోతో సోషల్ మీడియా హీట్ ఎక్కిపోతుంది. ఇంతకంటే డోస్ పెంచదు అన్న ప్రతీసారి.. దానికి మించి పెంచేస్తూ వేడి రాజేస్తున్నారు మిల్కీ బ్యూటీ. తాజాగా మరోసారి ఇదే చేసారీమే. చూస్తున్నారుగా.. తమన్నా లేటెస్ట్ వీడియో సాంగ్..! ఈ ఒక్క పాటతో యూ ట్యూబ్ మాత్రమే కాదు.. సోషల్ మీడియా కూడా తగలబడిపోతుంది. ఈమె గ్లామర్ షో చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. షారుక్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకత్వంలో వచ్చిన ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్ కోసం నెక్స్ట్ లెవల్ గ్లామర్ షో చేసారు మిల్కీ బ్యూటీ.తమన్నా గ్లామర్ షో చేయడం ఇదేం కొత్త కాదు.. కానీ ఇంతగా రెచ్చిపోవడం మాత్రం ఇదే తొలిసారి. బాలీవుడ్‌లో రోజురోజుకీ పెరుగుతున్న పోటీ తట్టుకోవాలంటే.. ఈ మాత్రం షో తప్పదంటున్నారు మిల్కీ బ్యూటీ. గఫూర్ సాంగ్ మాత్రమే కాదు.. ఈ మధ్య బాలీవుడ్‌లో ఏ సాంగ్ చేసినా కూడా పీక్స్‌లో రెచ్చిపోతున్నారు తమన్నా. పైగా తమన్నా స్పెషల్ సాంగ్ చేస్తే తమ సినిమా హిట్ అని భావిస్తున్నారు మేకర్స్. ఇదే వెబ్ సిరీస్‌ల వరకు వచ్చింది కూడా..! కెరీర్ మొదట్నుంచీ గ్లామర్ షో చేసినా హద్దుల్లో ఉన్న తమన్నా. ఈ మధ్య ఇంటిమేట్ సీన్స్‌కు కూడా ఓకే అనేస్తున్నారు. ఇప్పుడున్న పోటీలో ఉనికి చాటుకోవడం కోసం సిద్ధంగా ఉండాల్సిందే అంటున్నారు ఈ బ్యూటీ.



# హౌస్‌లోకి వైల్డ్ కార్డు ఎంట్రీలు..


బిగ్ బాస్ సీజన్ 9 మంచి రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే రెండు వారలు పూర్తి చేసుకుంది. మొదటి వారం హౌస్ నుంచి శ్రష్టి వర్మ ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేసింది. అలాగే రెండో వారంలో మర్యాద మనీష్ ఎలిమినేట్ అయ్యి హౌస్ నుంచి బయటకు వచ్చేశాడు. సెకండ్ వీక్ లో ఊహించని విధంగా మనీష్ అవుట్ అయ్యాడు. బిగ్ బాస్ సీజన్ 9లో గొడవలు, అల్లర్లు, ఎమోషన్స్ సాగుతున్నాయి. హౌస్ లో ఉన్న 15మందిలో ఇద్దరు హౌస్ నుంచి బయటకు వచ్చేశారు. నిన్నటి ఎపిసోడ్ లో కింగ్ నాగార్జున ఓనర్లను , టెనెంట్స్ ను స్వేప్ చేశారు. సెలబ్రెటీలు ఇప్పుడు ఓనర్స్ గా మార్చేశారు నాగార్జున.

ఇదేందయ్యా..! అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా..!! మరీ ఇంత అందంగా ఎలా మారిపోయింది ఈ అమ్మడు

త్వరలోనే వైల్డ్ కార్డు ఎంట్రీ ఉండనుందని తెలుస్తుంది. ఈ వైల్డ్ కార్ట్ ఎంట్రీలో ఒక కామనర్ తోపాటు నలుగురు సెలబ్రెటీలు రానున్నారని తెలుస్తుంది. ఈమేరకు ఓ ఈవెంట్ ను కూడా నిర్వహించనున్నారనే తెలుస్తుంది. 2.0 ఈవెంట్ పేరుతో ఐదో వారంలో ఈ వైల్డ్ కార్డు ఎంట్రీలు ఉంటాయని తెలుస్తుంది. అలేఖ్య చిట్టి పికిల్స్ రమ్య, సింగర్ శ్రీ తేజ, దివ్వెల మాధురి, జ్యోతి రాయ్ హౌస్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారని తెలుస్తుంది. కామనర్ గా నాగ ప్రశాంత్ హౌస్ లోకి ఎంట్రీ ఇస్తున్నాడని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీరానుంది.

# చిరు 47 ఏళ్ల ప్రస్థానం.. అన్నయ్యకి రిటైర్మెంట్ లేదన్న పవన్..

మెగాస్టార్ చిరంజీవి సినీ పరిశ్రమలో అడుగుపెట్టి 47 ఏళ్లు పూర్తైంది. 1978లో విడుదలైన 'ప్రాణం ఖరీదు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోగా పరిచయమైన చిరు, ఆ తరువాత తన అద్భుతమైన నటనతో, కష్టపడి సాధించిన విజయాలతో లక్షలాది మంది అభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఈ సందర్భంగా చిరంజీవి సోషల్ మీడియాలో భావోద్వేగపూర్వకంగా తన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ ఒక పోస్ట్ పెట్టారు. ఆయన చేసిన పోస్ట్‌పై తమ్ముడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. నా పెద్దన్నయ్య పుట్టుకతోనే ఒక ఫైటర్. ఆయనకు రిటైర్మెంట్ అనే మాటే లేదు. ప్రాణం ఖరీదు సినిమా చూసిన రోజు నాకు ఇప్పటికీ గుర్తుంది. మా అన్నయ్య ఎంత ఎదిగినా, ఆయన వినయాన్ని, ఇతరులకు అండగా నిలిచే గుణాన్ని ఎప్పటికీ కోల్పోలేదు అంటూ పవన్ కళ్యాణ్ అన్నయ్యపై తన అనుబంధాన్ని వ్యక్తపరిచారు. అలాగే, చిరంజీవి సంపూర్ణ ఆరోగ్యంతో మరిన్ని విజయాలు సాధించాలని దుర్గా మాతను ప్రార్థించారు. దీనికి చిరంజీవి స్పందిస్తూ, డియర్ కళ్యాణ్ బాబు, నీ మాటలు నా మనసును తాకాయి. నన్ను బిగినింగ్ డేస్‌కి తీసుకెళ్లాయి అని అన్నారు. ప్రాణం ఖరీదు నుంచి ఇప్పటి వరకు నాకు లభించిన అభిమానుల ప్రేమ, కుటుంబం, స్నేహితుల ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ నేను రుణపడి ఉంటాను. నీకు దేవుని ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. ఓజీ ట్రైలర్ నాకు బాగా నచ్చింది. టీం అందరికీ శుభాకాంక్షలు" అని ఎక్స్‌లో రాసుకొచ్చారు మెగాస్టార్. చిరంజీవి తన పోస్ట్‌లో, "22 సెప్టెంబర్ 1978 నుంచి నేటి వరకు 155 సినిమాలు పూర్తి చేయడం.. అనేక అవార్డులు అందుకోవడం.. ఇవన్నీ నా అభిమానుల ఆశీస్సుల ఫలితం. ఈ ప్రేమానుబంధం ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకుంటున్నాను" అంటూ ఎమోషనల్‌గా రాశారు. కాగా, చిరంజీవి నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు' అయినా, ముందుగా విడుదలైన 'ప్రాణం ఖరీదు' చిత్రమే ఆయనకు 'చిరంజీవి' అనే పేరు తెచ్చి, సినీ కెరీర్‌కు బలమైన పునాది వేసింది.



Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**